సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం । 21 । నవంబర్ । 2023



తెప్పోత్సవానికి ఏర్పాట్లు

ఈనెల 24 రాత్రి చినవెంకన్న తెప్పోత్సవానికి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. పుష్కరిణి మధ్యలోని మండపాన్ని, పరిసరాలను, తెప్పను రంగులతో తీర్చిదిద్దుతున్నారు. IIలో ▸



బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో జరగనున్న అండర్-17 రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మార్టేరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. IIలో ▸



వలలో కొండచిలువ

కలిదిండి మండలం సానారుద్రవరంలో చేపల చెరువులో 10 అడుగుల కొండచిలువ వలకు చిక్కింది. ఫారెస్టు సిబ్బంది అటవీ కార్యాలయానికి తరలించారు. IIలో ▸

న్యూస్‌రీల్

దివ్యాంగులకు ముఖ్యమంత్రి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చెక్కు అందిస్తున్న డీఆర్వో

ఏలూరు(మెట్రో): ఇటీవల నూజివీడు పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను కలిసిన 12 మంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటన రోజునే 9 మందికి జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు అందించారు. వారిలో మిగిలిన ముగ్గురికి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆర్థిక సాయం చెక్కులను అందించారు. వీరిలో బానోతు సావిత్రికి రూ.2,00,000(దివ్యాంగురాలు), తాళ్లూరి గోపాల స్వామికి రూ.1,00,000 (కిడ్నీ వ్యాధి బాధితుడు), వీరమల్ల తంబిబాబుకు రూ.1,00,000 (దివ్యాంగుడు) ఆర్థిక సాయం చెక్కులను డీఆర్ఓ అందజేశారు.

ఎలక్ట్రిక్ కారు సందడి



పాలకొల్లు రోడ్లపై చార్జింగ్ కారు

పాలకొల్లు అర్బన్: మన రోడ్లపై ఎలక్ట్రిక్ బైక్‌ల సందడి చూశాం. ఇప్పుడు ఎలక్ట్రిక్ కార్లు కూడా రోడ్లపై చప్పుడు లేకుండా దూసుకుపోతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకలకోడేరులో మార్టేరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.రామిరెడ్డి ఎలక్ట్రిక్ కారు కొనగా.. అందరూ ఆసక్తిగా తిలకించారు. పలువురు ఈ కారు ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు. ఐదు గంటల చార్జింగ్‌తో 180 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఈ కారులో ప్రయాణించి కారులోని విశేషాలను తెలుసుకున్నారు.

రేపు డయల్ యువర్ డీపీటీఓ

భీమవరం(ప్రకాశం చౌక్): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు డిపోల బస్సులకు సంబంధించి ప్రయాణికులకు ఉన్న ఎలాంటి సమస్యల గురించైనా ఆర్టీసీ జిల్లా ఇన్‌చార్జి, జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎస్‌వీఆర్ వరప్రసాద్ బుధవారం 22న ఉదయం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు డయల్ యువర్ డీపీటీఓ కార్యక్రమంలో సమస్యలు విని పరిష్కరిస్తారని తెలిపారు. ప్రయాణికులు 99592 25479 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలి.

రూరల్ టూరిజంలో దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం(ప్రకాశం చౌక్): పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకు 2024 ఏడాదికి పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎండీ.హెచ్.మెహరాజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ పర్యాటకం, బాధ్యతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్ నెస్ రంగాలకు సంబంధించిన దరఖాస్తులకు అర్హులుగా పేర్కొన్నారు. వీరు తమ దరఖాస్తులను www.rural.tourism.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. బెస్ట్ రూరల్ టూరిజం విలేజెస్‌గా ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పురస్కారాలు అందజేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు 98499 09082, 63099 42024 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

డిసెంబరు 3న ఎన్‌ఎన్‌ఎంఎస్ పరీక్ష

ఏలూరు (టూటౌన్): 2023-24 విద్యాసంవత్సరానికి జాతీయ ఉపకార వేతన పరీక్ష(ఎన్‌ఎన్‌ఎంఎస్) వచ్చే నెల 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థుల హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుడి కార్యాలయం వెబ్‌సైట్ స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

• శివోహం

ఉమ్మడి పశ్చిమగోదావరిలోని శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భీమవరం ఉమాసోమేశ్వర జనార్ధన స్వామి ఆలయం, పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం, పట్టిసం వీరభద్రస్వామి క్షేత్రం, ఆచంటేశ్వర స్వామి ఆలయాలను వేలాది మంది దర్శించుకున్నారు. స్వామికి మహన్యాస పూర్వక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక నోములు నోచుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



భీమవరం(ప్రకాశంచౌక్): భీమవరం ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయంలో స్వామికి అభిషేకం



పెనుగొండ: ఆచంటలో ఆచంటేశ్వరుడికి అభిషేకం



పాలకొల్లు సెంట్రల్ : క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో మహన్యాసపూర్వక అభిషేకాల్లో కూర్చున్న భక్తులు



పోలవరం రూరల్: పట్టిసం శివక్షేత్రంలో వీరభద్రస్వామికి అభిషేకం చేస్తున్న దృశ్యం

పాత పద్ధతిలోనే విద్యాదీవెన

- ప్రస్తుత క్వార్టర్‌కు ఉమ్మడి ఖాతా నుంచి మినహాయింపు
- 23-24 ఫస్ట్ క్వార్టర్ నుంచి ఉమ్మడి ఖాతా తప్పనిసరి
- అక్రమాలకు చెక్ పెట్టేందుకు జాయింట్ అకౌంట్



సాక్షి, భీమవరం: జగనన్న విద్యాదీవెన పథకం ఉమ్మడి ఖాతా నిబంధన నుంచి ప్రస్తుత క్వార్టర్‌కు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. తొలుత ఈనెల 24వ తేదీలోగా తల్లి, విద్యార్థి పేరిట జాయింట్ అకౌంట్ తెరవాలని నిర్ణయించినప్పటికి సెమిస్టర్ పరీక్షలు, సాంకేతిక అవరోధాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లుల సౌలభ్యం దృష్ట్యా తాజాగా వెసులుబాటునిచ్చింది. కాగా వచ్చే సంవత్సరం మొదటి క్వార్టర్ చెల్లింపులకు నిబంధన తప్పనిసరని అధికారులు తెలిపారు.

గత మూడు విడతల్లో రూ. 60.89 కోట్ల లబ్ధి

పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ప్రొఫెషనల్, ఇతర ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాల్లో ఫీజుల్ని చెల్లిస్తోంది. గతంలో ఫీజులను నేరుగా కాలేజీలకు రీయింబర్స్ చేసేవారు. ఈ విధానంలో విద్యార్థులు కాలేజీలకు రాకపోయినా ఫీజుల చెల్లించడం, లేని విద్యార్థుల పేరుతో లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఏడాదిలో నాలుగు విడతలుగా విద్యార్థులు, తల్లుల ఖాతాలకు నేరుగా ఫీజులు జమ చేస్తున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి గత మూడు విడతల్లో జిల్లాలోని 36,845 మంది విద్యార్థులకు రూ. 60.89 కోట్ల లబ్ధి చేకూరింది. ఈ సాయాన్ని కొన్నిసార్లు రకరకాల కారణాలతో వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుని సకాలంలో కాలేజీలకు ఫీజులు చెల్లించడం లేదన్న ఫిర్యాదులున్నాయి. విద్యార్థుల తల్లి పేరిట వ్యక్తిగత రుణాలు, స్వయం సహాయక రుణాలు ఉంటే వారి ఖాతాలో ఫీజుల కోసం చెల్లించిన సొమ్ముల్ని బ్యాంకులు మళ్లిస్తున్నట్లు గుర్తించారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం చెల్లిస్తున్న ఫీజుల సొమ్ములను ఇతరత్రా అవసరాలకు మళ్లించే ఆస్కారం లేకుండా, పారదర్శకంగా పథకం అమలుకు తల్లి, విద్యార్థితో కూడిన నూతన జాయింట్ అకౌంట్ తెరవాలని నిర్ణయించారు. అందుకోసం ఈనెల 24 వరకు గడువిచ్చారు. ఈ మేరకు విద్యార్థులకు, కళాశాలలకు సాంఘిక సంక్షేమశాఖ అధికారులు సమాచారమిచ్చారు. విద్యార్థులను ప్రైమరీ అకౌంట్ హోల్డర్‌గా, తల్లి సెకండరీ అకౌంట్ హోల్డర్‌గా ఉండాలి. తల్లి మరణిస్తే.. తండ్రి లేదా సంరక్షకుడు రెండో ఖాతాదారుడిగా ఉండొచ్చు. ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే.. అందరూ కలిసి ఒకే బ్యాంకు ఖాతా తెరిచే వీలు కల్పించారు. రాష్ట్రంలోని ఏ బ్యాంకులోనైనా జాయింట్ ఖాతాలు తెరవవచ్చు. కొత్త ఖాతాలకు ఏటీఎం, నెట్ బ్యాంకింగ్ వంటి సేవలు ఉండకూడదు. ఇప్పటికే ఈ సదుపాయాలు ఉన్న ఖాతాలకు ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ సేవల నిలిపివేతకు అధికారులు సూచనలు చేశారు.

ప్రస్తుత క్వార్టర్‌కు మినహాయింపు

జిల్లాలో జగనన్న విద్యాదీవెన పథకానికి సంబంధించి 19,064 మంది లబ్ధిదారులు ఉండగా ఇప్పటి వరకు కేవలం 4,106 మంది మాత్రమే జాయింట్ అకౌంట్ తెరిచారు. ప్రస్తుతం విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ఉండటం, ఒకేసారి అధికసంఖ్యలో విద్యార్థులు జాయింట్ అకౌంట్ తెరిచేందుకు వస్తుండటంతో బ్యాంకుల్లో సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లుల సౌలభ్యం దృష్ట్యా జాయింట్ అకౌంట్ నిబంధన అమలుకు ప్రస్తుత క్వార్టర్ నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. ఈ మేరకు సోమవారం ఉన్నతస్థాయి నుంచి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు మౌఖిక ఆదేశాలందాయి. ఈనెల 28న నాలుగో క్వార్టర్ చెల్లించనున్న నేపథ్యంలో అవకాశం ఉన్నంత వరకు మాత్రమే ఖాతాలు తెరవాలి తప్ప విద్యార్థులపై ఒత్తిడి తీసుకురాకూడదని నిర్ణయించారు. ప్రస్తుత క్వార్టర్‌కు పాత పద్ధతిలోనే విద్యాదీవెన చెల్లింపులు చేయనున్నారు. తదుపరి విడతగా ఫిబ్రవరిలో జాయింట్ ఖాతాలకు మాత్రమే ఫీజు చెల్లింపులు చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈలోగా లబ్ధిదారులు తమ వెసులుబాటు చూసుకుని జాయింట్ అకౌంట్లు తెరవాలి. ఆ దిశగా అవగాహన కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

ఫిబ్రవరి నుంచి అమలు “



జగనన్న విద్యాదీవెన పథకం పారదర్శకంగా అమలుచేసేందుకు ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిబంధన తెచ్చింది. విద్యార్థులు, తల్లుల సౌలభ్యం దృష్ట్యా ఈ నిబంధనకు ప్రస్తుత క్వార్టర్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఫిబ్రవరిలో చెల్లించే ఫీజు సొమ్ములు నేరుగా లబ్ధిదారుల జాయింట్ అకౌంట్‌లో మాత్రమే జమ అవుతాయి. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించి ఈలోగా జాయింట్ అకౌంట్ తెరవాలి.

– కె.శోభారాణి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి, భీమవరం

గ్యాస్ సిలిండర్ పేలి ఐదుగురికి గాయాలు



క్షతగాత్రుల కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్

పోడూరు: ఆచంట శివారు వల్లూరు తోట గ్రామంలో సోమవారం రాత్రి ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం దివి వెంకట్రావు ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న దివి వెంకట్రావు(75), అతని భార్య ఆదిలక్ష్మి(60), కోడలు సావిత్రి(40) తీవ్రంగా గాయపడ్డారు. వీరిని కాపాడే ప్రయత్నంలో చుట్టుపక్కల ఉన్న బంధువులు దివి రత్నంరాజు, దివి ప్రసాదు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటనతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల సమాచారంతో క్షతగాత్రులను 108 వాహనంలో పాలకొల్లు తరలించారు. వెంకట్రావు, ఆదిలక్ష్మి పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో, సావిత్రి, రత్నంరాజు, ప్రసాద్ పాలకొల్లులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట్రావు, ఆదిలక్ష్మిల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

క్షతగాత్రులకు పరామర్శ

బాధితులను సోమవారం రాత్రి ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబరీష్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

కులగణనకు సహకరించాలి



రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజ్

భీమవరం: అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ నెల 27 నుంచి జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ అన్నారు. భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం సమగ్ర కుల గణన సర్వేపై నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడారు. దేశంలో చివరి సారిగా 1931లో కులగణన జరిగిందని, శతాబ్ద కాలం తరువాత బిహార్ తరువాత రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే సమగ్ర కుల గణన జరిపితే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఇది కేవలం సర్వే మాత్రమే అన్నారు. ఈ సమాచారం ఆధారంగా కుల ధ్రువపత్రాలు జారీ చేయరని, ఎప్పటిలాగే తహసీల్దారు పరిశీలనతోనే కుల ధ్రువీకరణ పత్రాల జారీ కొనసాగుతుందన్నారు. సభలో చర్చించిన విషయాలపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఎవరికైనా సందేహాలు ఉంటే మండల, జిల్లా స్థాయి అధికారులను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ నెల 27 నుంచి వారం పాటు ఈ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద్ ప్రకాష్ మాట్లాడుతూ కుల గణన చేపట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిని అభినందించాలన్నారు. దీనివల్ల అట్టడుగున ఉన్న ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ప్రణాళికలు, వ్యూహాల రూపకల్పనకు జనాభాలోని అన్ని కులాల సమాచార సేకరణ అవసరమని చెప్పారు. తొలుత జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాసరావు సమగ్ర కుల గణన కార్యక్రమం అవశ్యకత, నిర్వహించే విధానం గురించి వివిధ కులాల, వర్గాల ప్రతినిధులగా హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మాల మహానాడు రాష్ట్ర చీఫ్ కార్యదర్శి రాజారావు, వెలమ కమిషన్ సభ్యుడు గూడూరు శ్రీనివాసరావు, సగర కార్పొరేషన్ మెంబర్ కె.కర్ణయ్య, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు బాధ్యతగా పరిష్కరించాలి

జేసీ ఎస్ రామ్ సుందర్ రెడ్డి



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను జాయింటు కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వకుండా పరిష్కారం చూపాలన్నారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం బాధ్యతతో నిర్వహిస్తే జిల్లా స్పందన కార్యక్రమానికి ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉండదని మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని ఒక సారి ఆలోచన చేయాలన్నారు. అధికారులు స్నేహపూరిత వాతావరణంలో సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టరు అన్నారు. సోమవారం స్పందనలో 275 అర్జీలు అందాయి.

స్పందన అర్జీల్లో కొన్ని .. తన భర్త నాలుగేళ్ల క్రితం మరణించారని అప్పటినుంచి రేషన్ రావడం లేదని రేషన్ కార్డులో ఆమె భర్త పేరు తొలగించి రేషన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని భీమవరం మండలం ఎల్‌వీఎన్ పురానికి చెందిన కాండ్రేకుల ఈశ్వరి ఫిర్యాదు చేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధమైందని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామానికి చెందిన మద్దా వెంకటేశులు కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డీఎల్డీవో కెసీహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జీవీకె మల్లికార్జున రావు, డీఎస్పీ బి.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంచుకోవాలి



పోటీల్లో గెలుపొందిన విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ చీర్ల పద్మశ్రీ

ఏలూరు (టూటౌన్): విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థితికి చేరవచ్చునని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చీర్ల పద్మశ్రీ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన ముగింపు సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న 74 గ్రంథాలయాల్లో ఘనంగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. వారంరోజుల పాటు పలు అంశాలపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వం, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై గెలుపొందిన వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు వై.నరసింహారావు పలువురు వక్తలు గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన 150 మందికి పైగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పథకాల లబ్ధి అర్హులకు అందాలి

కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది



మాట్లాడుతున్న కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది, కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చివరి లబ్ధిదారుడి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు చేపట్టిన ముందస్తు ప్రణాళికపై కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్టచివరి లబ్ధిదారుడి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేయాలని కోరారు. తొలుత జిల్లాలోని వివిధ శాఖలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించడానికి ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు జిల్లాలోని పంచాయతీలలో యాత్ర సాగుతుందన్నారు. జిల్లాస్థాయిలో అధికారులతో ప్రత్యేక కమిటీ నియమించామని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో 12 మందితో కమిటీ నియమించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో మూడు కమిటీలను నియమించామని, వాటిలో స్వాగత కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఉత్సవ కమిటీ ఉంటాయన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు మండల కమిటీలు, డివిజన్ పరిధిలో ఆర్డీఓలు పర్యవేక్షించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, కె.చెన్నయ్య, యం.అచ్యుత్ అంబరీష్, పంచాయతీ శాఖ అధికారి జీవీకే మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్పందన అర్జీలను సత్వరం పరిష్కరించాలి

ఎస్పీ రవిప్రకాష్



స్పందనలో మహిళల అర్జీని పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

భీమవరం : స్పందనలో వచ్చిన ఫిర్యాదుల న్నింటిపై చట్ట ప్రకారం విచారణ చేసి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ యు.రవిప్రకాష్ అధికారులను ఆదేశించారు. భీమవరం డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో ఎస్పీ మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 21 మంది బాధితులు అర్జీలు అందజేశారన్నారు. ఫిర్యాదుల్లో ఎక్కువగా వరకట్న వేధింపులు, సరిహద్దుల గొడవలు, సివిల్ తగాదాలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. అనంతరం ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని, సంబంధిత పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. స్పందనలో ఎస్పీతో పాటు ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు.

శబరిమలకు 22 ప్రత్యేక రైళ్లు

ఏలూరు (టూటౌన్): శబరిమలకు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 22 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సీహెచ్ రాకేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఒక రైలు నరసాపురం–కొట్టాయం మధ్య కాగా, రెండోది కాకినాడ టౌన్–కొట్టాయం మధ్య నడుపుతారు. 07119 నంబర్‌తో నర్సాపురం నుంచి కొట్టాయం వరకు ఈ నెల 26న, వచ్చే నెల 3వ తేదీలలో నడుస్తుంది. 07120 నంబర్‌తో కొట్టాయం నుంచి నరసాపురానికి ఈ నెల 27, డిసెంబరు 4వ తేదీలలో తిరుగు ప్రయాణమవుతుంది. అలాగే 07125 నంబర్‌తో కాకినాడ టౌన్ నుంచి కొట్టాయంకు ఈ నెల 23, 30 తేదీలలో నడుపుతారు. 07126 నంబర్‌తో కొట్టాయం నుంచి నరసాపురానికి ఈ నెల 25, డిసెంబరు 2 తేదీలలో తిరుగు ప్రయాణమవుతుంది.

శైవక్షేత్రాల్లో భక్తులకు సౌకర్యాల పెంపు

- గోదావరి జిల్లాల్లో 300 ఆలయాల్లో కార్తీక మాసోత్సవాలు
- దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎంవీ విజయరాజు
- గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన



గునుపూడి పంచారామ క్షేత్రంలో విలేకరులతో మాట్లాడుతున్న డీసీ ఎం.విజయరాజు

భీమవరం (ప్రకాశంచౌక్): కార్తీకమాసోత్సవాల్లో భాగంగా గోదావరి జిల్లాల్లో సుమారు 300 ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎంవీ విజయరాజు చెప్పారు. సోమవారం భీమవరం పంచారామ క్షేత్రంలో కార్తీకమాస ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తొలుత ఉమా సోమేశ్వరస్వామివారిని డీసీ దర్శించుకున్నారు. అనంతరం కార్తీక మాసానికి సంబంధించి ఆలయంలో ఏర్పాట్లపై ఆలయ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రముఖ శైవక్షేత్రాలకు కార్తీకమాసంలో ఇతర జిల్లాల నుంచి సైతం భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్, దేవస్థానాల వద్ద అన్నదానం తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట దేవస్థానాలకు సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకు తగ్గట్లు సోమవారం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనం సులువుగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో హిందూ ధర్మ ప్రచార యాత్ర కొనసాగుతోందని, వచ్చేనెలలో పశ్చిమగోదావరి జిల్లాలో కూడా ఈ యాత్ర నిర్వహిస్తామన్నారు. దేవస్థానం భూములను పరిరక్షించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పడ్డాయన్నారు. దేవస్థానం భూములకు సంబంధించి అన్యాక్రాంతమైన భూములను వెలికితీసి ఆయా దేవస్థానాలకు అప్పగించడం ఈ కమిటీలకు ప్రథమ లక్ష్యంగా ఉంటుందన్నారు. భీమవరం పంచారామ క్షేత్రానికి సంబంధించి ఓ ధర్మకర్త నియామకం నిబంధనలు అతిక్రమించి ఉందని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. భీమవరంలో వేణుగోపాల స్వామి దేవస్థానానికి సంబంధించిన స్థల వివాదం పరిష్కరించుకుని, చట్ట ప్రకారం దేవదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుబ్బారావు, పంచారామక్షేత్రం ఈఓ డి.రామకృష్ణంరాజు, ఇన్‌స్పెక్టర్ వర్దినీడి వెంకటేశ్వరరావు, ఈఓలు శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, డీవీ కృష్ణంరాజు పాల్గొన్నారు.

శ్రీవారి తెప్పోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు





తెప్పను సిద్ధం చేస్తున్న సిబ్బంది, పుష్కరిణిలో నాచు, చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల: చినవెంకన్న తెప్పోత్సవానికి శ్రీవారి పుష్కరిణి (నృసింహ సాగరం) సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. క్షీరాబ్ది ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 24న రాత్రి స్వామివారి తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం భారీగా ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా పుష్కరిణి మధ్యలో ఉన్న మండపాన్ని, సాగర పరిసరాలను, తెప్పను రంగులతో తీర్చిదిద్దుతున్నారు. గట్లపై ఉన్న ముళ్ల పొదలను తొలగించి, విద్యుద్దీప అలంకారాలు చేస్తున్నారు. అలాగే పుష్కరిణిని బోరు నీటితో నింపుతున్నారు. ఉత్సవం జరిగే రోజు రాత్రి స్వామివారు ఉభయదేవేరులతో కలసి తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగి, 8 గంటల సమయంలో పుష్కరిణి వద్దకు చేరుకుంటారు. ఆ తరువాత తెప్పోత్సవం ప్రారంభమౌతుందని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. భక్తులు ఈ వేడుకలో భారీగా పాల్గొనాలని ఆయన కోరారు.

బాస్కెట్‌బాల్ రాష్ట్ర పోటీలకు మార్టేరు విద్యార్థులు



విద్యార్థులతో పీడీ కృష్ణారెడ్డి

పెనుమంట్ర: తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు జరిగే అండర్–17 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మార్టేరు శ్రీవేణుగోపాల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ, జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. టీమ్ కెప్టెన్‌గా నక్కా సందీప్‌తో పాటు సకిలే కిశోర్, గుళ్లపూడి వరప్రసాద్, మునకాల సాంబసూర్య, షేక్ సీరజ్‌బాషా, మామిడి సోమశేఖర్, జుత్తిగ అనిష్ పశ్చిమగోదావరి జిల్లా జట్టు తరపున ఆడనున్నారన్నారు. వీరికి బాస్కెట్‌బాల్ అకాడమీ తరపున మార్టేరులో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

23న మహిళా కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక

తణుకు అర్బన్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 23న నిర్వహించనున్నట్లు జిల్లా అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.శ్రీకాంత్, అధ్యక్షులు కౌరు శ్రీను, చైర్మన్ అప్పలరాజు సోమవారం తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు రిపోర్టు చేయాలని, క్రీడాకారుల బరువు 75 కేజీలలోపు మాత్రమే ఉండాలని సూచించారు. ఇతర వివరాలకు 94913 33906, 96424 96117 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.19 కోట్లు



హుండీ నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో సోమవారం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ జరిగింది. ఈ లెక్కింపులో శ్రీవారికి విశేష ఆదాయం సమకూరింది. గడిచిన 14 రోజులకు గాను నగదు రూపేణా స్వామివారికి రూ.1,19,48,451 ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు చెప్పారు. అలాగే కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 91 గ్రాముల బంగారం, 3.012 కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. అదేవిధంగా లెక్కింపులోకి రాని రద్దు అయిన పాత రూ.2 వేలు, రూ.వెయ్యి, రూ.500 నోట్ల ద్వారా రూ.40,500 లభించినట్టు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అత్త, మామపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: అత్త, మామ వేధింపులు తాళలేక ఓ వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. నూతి రేణుకకు ఏడేళ్ల క్రితం వివాహం కాగా, భర్త, అత్తమామలతో వేగవరంలో నివాసం ఉంటోంది. భర్త జంగారెడ్డిగూడెంలో ఓ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నాడు. భర్త ఇంట్లో లేని సమయంలో అత్తమామలు వేధింపులకు గురిచేస్తున్నారని, మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని రేణుక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.



ప్రమోషన్ వర్క్ పేరుతో భారీగా మోసం

- దశలవారీగా రూ.10 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు.. కేసు నమోదు

ఏలూరు టౌన్: ఏలూరు శనివారపుపేటకు చెందిన ఒక మహిళను సైబర్ నేరగాళ్లు మోసం చేసి భారీగా సొమ్మును కాజేశారు. ప్రమోషన్ వర్క్ పేరుతో రూ.వెయ్యి నుంచి మొదలు పెట్టి ఏకంగా రూ.10 లక్షలు కాజేయటంతో మహిళ తీవ్ర మానసిక వేదనకు గురై ఏలూరు సైబర్ పోలీసులను ఆశ్రయించింది. ఏలూరు త్రీటౌన్ పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏలూరు సైబర్ క్రైమ్ ఎస్సైప రాజా ఆధ్వర్యంలో బాధితురాలికి కౌన్సెలింగ్ ఇచ్చి కేసును త్రీటౌన్ స్టేషన్‌కు బదిలీ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఏలూరు శనివారపుపేట ప్రాంతానికి చెందిన జాహ్నవికి వాట్సాప్‌లో అపరిచిత నంబర్ నుంచి పలు మెస్సేజ్‌లు వచ్చాయి. ప్రమోషన్ వర్క్ చేయాలని, లాభాలు భారీగా వస్తాయంటూ ఆశ చూపించారు. ఆమె తన ల్యాప్‌టాప్ నుంచి వారితో వాట్సాప్‌లో మెస్సేజ్‌లతో సంభాషించారు. తొలుత వెల్‌కం టాస్క్ పేరుతో రూ.వెయ్యి చెల్లించగా ఆమెకు రూ.1300 ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఖాతాలో జమ చేశారు. అనంతరం రూ.2 వేలు, రూ.3 వేలు చొప్పున కట్టించుకున్నారు. రెండో రౌండ్ అంటూ రూ.21వేల 800 కట్టాలని చెప్పారు. అలాగే 3వ రౌండ్ అంటూ రూ.70 వేలు కడితేనే మీకు ఇప్పటివరకు రావాల్సిన సొమ్ములు మొత్తం వస్తాయని షరతు విధించారు. జాహ్నవి ఇలా దఫదఫాలుగా స్నేహితుల వద్ద అప్పులు చేయటం, ఇంట్లోని బంగారాన్ని తాకట్టు పెట్టిమరీ సుమారుగా రూ.10 లక్షల వరకు చెల్లించింది. రోజుల గడుస్తున్నా తనకు రావాల్సిన డబ్బులు రాకపోవటంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించింది. ఏలూరు త్రీటౌన్ సీఐ శివాజీ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వలకు చిక్కిన కొండచిలువ



కొండచిలువను చూపుతున్న కైకలూరు అటవీశాఖ సిబ్బంది

కై కలూరు: కలిదిండి మండలం సానారుద్రవరంలో చేపల చెరువులో సంచరిస్తున్న 10 అడుగుల కొండచిలువ ఆదివారం వలకు చిక్కింది. రైతులు దానిని సంచిలో బంధించి కలిదిండి పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, సిబ్బంది కై కలూరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్టు సిబ్బంది టి.సురేష్, వై.సౌజన్యకుమార్ వెళ్లి కొండచిలువను కైకలూరు అటవీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా అటవీశాఖ ఫారెస్టు డెప్యూటీ రేంజర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈ కొండచిలువను ఇండియన్ రాక్ పైథాన్ అంటారన్నారు. సుమారు 8–9 నెలల వయస్సు ఉంటుందన్నారు. జంగారెడ్డిగూడెం అటవీప్రాంతంలో దీనిని సురక్షితంగా విడిచిపెడతామన్నారు. కొండచిలువలు విషసర్పాలు కాదని, ఆకారం పెద్దగా ఉండటంతో కొట్టి చంపుతున్నారన్నారు. ఎక్కడైనా కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

ఆటో ఢీకొని ఇద్దరు కూలీల దుర్మరణం

ఏలూరు టౌన్: తాపీ పనులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఆటో ఢీకొనడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వివరాలిలా ఉన్నాయి. పెదవేగి మండలం భోగాపురానికి చెందిన అబ్బదాసు ఏసుబాబు (35), బక్కతట్ల వెంకటేశ్వరరావు (25) తాపీ పనులు చేసుకుని జీవిస్తున్నారు. వీరిద్దరూ ఆదివారం రాత్రి పనులు ముగిసిన అనంతరం వట్లూరు నుంచి భోగాపురంలోని ఇళ్లకు బైక్‌పై బయలుదేరారు. వట్లూరు శివారు సమీపంలో వేగంగా వస్తున్న ఆటో ఎదురుగా వచ్చి వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన ఏసుబాబు, వెంకటేశ్వరరావు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఏలూరు త్రీటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. మృతదేహాలను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. సోమవారం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని శిల్పి ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఓ శిల్పి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. కర్రి వెంకటరమణ (34) శిల్పి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం తన ఇంట్లో ఇనుప గొట్టానికి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటరమణకు భార్య, 10 ఏళ్ల కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

క్లుప్తంగా

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధనాల దానయ్య, కొడమంచిలి బాబు, ధనాల రాజు, కె.దయమణి, గొడవ మిస్సమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

తాడేపల్లిగూడెం (టీఓసీ): దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ మల్లిపూడి కనకదుర్గా ఆధ్వర్యంలో సోమవారం విమలా నగర్‌లోని పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవి సొసైటీ వ్యవస్థాపకులు మిత్ర మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాల జోలికి పోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. వ్యసనాల బారిన పడితే జీవితం నాశనమవుతుందని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరాలని సూచించారు. హరిబాబు, వై.హర్ష, పి.అంజనీదేవి, మోమన్‌దుర్గా తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

తణుకు టౌన్: వచ్చేనెల 18 నుంచి 20వ తేదీ వరకు చెన్నైలో జరిగే సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలకు తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ తెలిపారు. ఈనెల 16వ తేదీన ముక్తేశ్వరంలోని వైవీఎస్ అండ్ డీబీఆర్ఎం కాలేజీలో జరిగిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ కమ్ ఇంటర్ కాలేజియేట్ మహిళల టేబుల్ టెన్నిస్ యూనివర్సిటీ జట్టు ఎంపిక పోటీల్లో తమ విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలలో తమ విద్యార్థినులు వీఎస్ఎస్ లక్ష్మీ భవాని, టి.బిందు స్రవంతి, వి.రాజ్యలక్ష్మి, వై.భూమిక, పి.రమ్య యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, పీడీ ఎం.రత్నకుమారి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

దోమల నిర్మూలనకు చర్యలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు తెలిపారు. మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా సోమవారం పట్టణంలో వైద్య ఉద్యోగులు ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం బేబీ సెంటర్ పరిధిలోని 10, 11 వార్డులలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు జరిగాయి. లక్ష్మణరావు మాట్లాడుతూ దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలను వాడాలని, ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలని, బయట నీటినిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండు ప్రదేశాలలో అబేటు స్ప్రే చేయాలన్నారు. వార్డు ఆరోగ్య కార్యదర్శులు మేరీ, పోసమ్మ, సహాయకులు కాంతారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

తణుకు అర్బన్: ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ అన్నారు. కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం తణుకు ఆర్టీసీ డిపోలో లక్కీ డిప్ డ్రా ఎస్సై చేతుల మీదుగా తీశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. డిపో మేనేజరు సప్పా గిరిధర్ కుమార్, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పున్నయ్య, బీవీకే రావు, సూపరింటెండెంట్ రమణమూర్తి, గ్యారేజ్ ఇన్‌చార్జ్ శ్రీను పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు స్వీయ నియంత్రణ పాటించాలి

తాడేపల్లిగూడెం: కాలుష్యాన్ని తగ్గిస్తేనే స్థిరమైన పర్యావరణం సాధించగలమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి అన్నారు. వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ ఫర్ సస్టైనబుల్ ఎన్విరాన్‌మెంటు అనే అంశంపై వారం రోజుల పాటు జరుగునున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైంది. కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

తణుకు: తణుకు మండలం తేతలి గ్రామానికి చెందిన వ్యక్తి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన అక్కిశెట్టి వీరాస్వామి తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా మానసికంగా బాధపడుతుండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటీవల ఇంటి నుంచి బయటకు వెళ్లిన వీరాస్వామి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లేకపోవడంతో భార్య అక్కిశెట్టి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ ఫలాలు



తణుకు అర్బన్: తణుకులో ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న బలరామకృష్ణ, పార్టీ నాయకులు



అత్తిలి: పాలిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం వేల్పూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న బోడపాటి వీర్రాజు

తణుకు అర్బన్: అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందాలంటే 'ఆంధ్రప్రదేశ్‌కి మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం తణుకు మునిసిపాలిటీ పరిధిలోని 4వ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్రలో పేదవర్గాలు పడుతున్న కష్టాలను నేరుగా చూసి సృష్టించిన సంక్షేమ పథకాల పంపిణీతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జగనన్న వస్తేనే ఈ సంక్షేమ పథకాలు అందుతాయనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రతిపక్షాలు పేదలకు పప్పు బెల్లాల మాదిరిగా ఉచితంగా డబ్బు పంచేస్తున్నారని మేము వస్తే నిలుపుదల చేస్తామని ప్రకటించడాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ముఖ్యంగా విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమం ద్వారా పేదల పిల్లలు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాలపై డిస్‌ప్లే బోర్డును, వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ పట్టణాధ్యక్షుడు మంగెన సూర్య ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో పార్టీనాయకులు షేక్ బాజీ, పెదపాటి సుబ్రహ్మణ్యం, అనపర్తి జయరాజు, కంతేటి సత్యనారాయణ, గుండ్రాపు తిరుమల తేజ, మనుబర్తి లలిత పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలి

అత్తిలి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పార్టీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. మండలంలోని పాలి గ్రామంలో సోమవారం సాయంత్రం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం జరిగింది. ముందుగా పార్టీ జెండాను ఆయన ఎగుర వేశారు. గ్రామ సచివాలయం వద్ద ఇప్పటి వరకు ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలు, గ్రామాలలో శాశ్వతమైన అభివృద్ధి పనులను చేపడుతూ మంచి పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. తణుకు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సారధ్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. అనంతరం వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' బ్రోచర్‌లను అందజేశారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ కూనపరెడ్డి జయరాజు, పార్టీ నాయకులు రంభ సూరిబాబు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కేతా రఘురాం, నల్లమిల్లి బాలాజీ రెడ్డి, బలిజేపల్లి భాస్కరరావు, కొవ్వూరి హనుమంతరెడ్డి, సత్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో శాశ్వత అభివృద్ధి పనులు

ఇరగవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామంలో కోట్లాది రూపాయలతో శాశ్వతమైన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని ఇరగవరం జెడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు అన్నారు. ఇరగవరం మండలం రాపాక గ్రామంలో సోమవారం 'ఏపీ జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం సర్పంచ్ బృందావనం గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. గ్రామంలో నాలుగున్నరేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించి లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స రామరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఎవరైనా ఇంకా అర్హులు ఉంటే వారిని గుర్తించి వారికి కూడా పథకాలు అందజేస్తామని చెప్పారు. వలంటీర్లు ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ దినేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొల్లా పద్మావతి, ఉప సర్పంచ్ గెడ్డం ఎస్తేరు, వైఎస్సార్ సీపీ నాయకులు కొక్కిరి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీని ప్రథమ స్థానంలో నిలిపిన జగనే కావాలి

తణుకు టౌన్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ఏపీని దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి అవసరమని వైఎస్సార్ సీపీ తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అన్నారు. సోమవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలోని 2వ సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం జరిగింది. సమావేశంలో వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి కావాలని చెప్పారు. మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేష్ మాట్లాడారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషకుమారి, ఎంపీటీసీలు చంద్రు శ్యామల, విజయ దుర్గ, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, నాయకులు కె.వెంకట రమణ, కరెళ్ల ప్రసాద్, కొప్పిసెట్టి ధన ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్‌డీ ఏఎస్ఆర్ కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొనగా, సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పథకాల బోర్డు, పార్టీ జెండాను వీర్రాజు ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలోని గృహాలను సందర్శించి గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు.

సంక్షేమ లబ్ధిదారులు జగన్‌కు అండగా నిలవాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నేతలు కోరారు. స్థానిక 29వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్య రంగాలను అందుబాటులోకి తీసకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మేలు జరిగితేనే తనకు ఓటెయ్యండి అని చెబుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. సంక్షేమ ఫలాల ద్వారా లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,ని, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను గెలిపించి మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్.. బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, 29వ వార్డు ఇన్‌చార్జి శిరిగినీడి విజయకృష్ణ, బొద్దాని శ్రీనివాస్, అడ్డాల నర్సింహరావు, మారిశెట్టి రమణ, తాళ్ళ ప్రసాద్, ఎస్‌కే వల్లి, చెన్నా జనార్దన్, మానుకొండ వెంకటేశ్వరరావు, గార్లపాటి వీరకుమార్, మారిశెట్టి రమణ, బోణం విజయనిర్మల, దింటకుర్తి లీలావతి, తాడిపత్రి రజని, పత్సమట్ల సావిత్రి, సాలస లక్ష్మి, యజ్జల రాంబాబు, అశోక్, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం: 29వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కొలుకులూరి ధర్మరాజు



తాడేపల్లిగూడెం రూరల్: కడియద్దలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు

సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు చేకూరిందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కడియద్ద గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి వివరాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతుందనుకుంటేనే మద్దతునివ్వాలని కోరారు. కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజలే ముందుకొచ్చి జగన్ కావాలంటూ చెబుతుండటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్, నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాతం కోటీశ్వరి, ఉప సర్పంచ్ జాలపర్తి సంకురయ్య, మాజీ సర్పంచ్ పరిమి వెంకటేశ్వరరావు (భూపయ్య), యాతం బూరయ్య, దారపురెడ్డి శ్రీనివాస్, గట్టిం సాంబయ్య, ఏఎంసీ డైరెక్టర్ కండెల్లి వెంకటలక్ష్మి, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి కే.శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



పెంటపాడు: పరిమెళ్లలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న నాయకులు

రాష్ట్రాభివృద్ధి జగనన్నకే సాధ్యం

పెంటపాడు: పేదల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలంతా జగనన్నకే మళ్లీ పట్టం కట్టాలని ఎంపీపీ దాసరి హైమావతి కోరారు. పరిమెళ్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం సాయంత్రం స్థానిక సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ దాసరి హైమావతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. గ్రామ సర్పంచ్ గొర్రెల వెంకట కోటేశ్వరరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

బైబిల్ శిక్షణ తరగతులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): బైబిల్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ క్రిస్టియన్ థియాలజీ కళాశాల నిర్వాహకులు రొక్కాల నాగబుజ్జి అన్నారు. పట్టణంలోని బైబిల్ కళాశాలలో సోమవారం బైబిల్ తరగతులు నిర్వహించారు.

రైతుల అభ్యున్నతికి ఏఎంసీ కృషి

తాడేపల్లిగూడెం రూరల్: రైతులు పండించే వివిధరకాల పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ కమిటీ తన వంతు కృషి చేస్తుందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పడాల మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ తొలి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంపత్ కుమార్ మార్కెట్ యార్డులో ప్రస్తుతం జరుగుతున్న వ్యాపారమే కాకుండా మరిన్ని ఉత్పత్తులు రైతులు తీసుకొచ్చి వ్యాపారం జరిగేలా వ్యాపారస్తులను సమీకరించాలన్నారు. వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని దాళ్వాకు సాగునీటి ఎద్దడి రాకుండా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సహకారంతో సీలేరు జలాలు తీసుకొచ్చేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి ఎకరానికి ప్రభుత్వం సాగు నీరు అందిస్తుందన్నారు. మార్చి నెలాఖరు నాటికి దాళ్వా కోతలు పూర్తయ్యేలా రైతులు శ్రద్ధ వహించాలన్నారు. పుంత రోడ్ల నిర్మాణం, బెల్లం, పసుపు మార్కెట్, రబీ ముందస్తు సాగు, కాలువలకు నీరు విడుదల తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. తొలుత అజెండాను మార్కెట్ కమిటీ గ్రేడ్–1 కార్యదర్శి ఎంఎస్‌వీ.ప్రభాకర్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చోడగిరి సత్యనారాయణ (చిన బాబు), జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైకాల శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, జాలపర్తి నాగేశ్వరరావు, మద్దుకూరి సుబ్బలక్ష్మి, కండెల్లి వెంకటలక్ష్మి, నీలపాల విజయలక్ష్మి, గోపీ కనకదుర్గ, షేక్‌వలీ బాషా, చినమర్తి వెంకటలక్ష్మి, సబ్బిత లక్ష్మీ చంద్ర, నున్నా శ్రీనాగలక్ష్మి, దెందుకూరు వెంకట సూర్యనారాయణరాజు, ఏడీఏ పి.మురళీకృష్ణ, తాడేపల్లిగూడెం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బులు), కొమ్ముగూడెం, ఆరుగొలను, తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, చిక్కాల సత్యనారాయణ, గుమ్మళ్ల తాతారావు పాల్గొన్నారు.




పడాల మార్కెట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం రూరల్: కార్తీక మాసం సందర్భంగా సోమవారం మండలంలోని శివాలయాల్లో పరమేశ్వరునికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధానంగా వీరంపాలెం, కొండ్రుప్రోలు, కుంచనపల్లి, నీలాద్రిపురం, నవాబుపాలెం, అప్పారావుపేట, జగన్నాథపురం తది తర గ్రామాల్లోని శివాలయాల్లో స్వామివార్లను భక్తులు దర్శించుకున్నారు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, బిల్వ పత్రాలతో అర్చనలను ఆలయ అర్చకు లు నిర్వహించారు. కాగా, కొండ్రుప్రోలు శివాలయం వద్ద భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

పెంటపాడు: కార్తీకమాస తొలి సోమవారం పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజామునుంచి శివయ్యను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన, దీపార్చనలు చేశారు. పెంటపాడు పార్వ తి బ్రహ్మలింగేశ్వర స్వామివారి ఆలయం, దర్శిపర్రు, విప్పర్రు గ్రామాలలో సుబ్రహ్మణ్యే శ్వరుని, పార్వతి సమేత బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం, బోడపాడు పురాతన శివాలయం, మీనవల్లూరు భద్రకాళీ సమే త వీరేశ్వరస్వామి ఆల యం, రామచంద్రపురం శివాలయం, పలు గ్రామాల్లో ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా ఆలయాలలో శివలింగాలకు ప్రత్యేకంగా క్షీరాభిషేకం, పళ్ల రసాలతో అభిషేకాలు చేశారు.



కొండ్రుప్రోలులో శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామిని విశేషంగా అలంకరించిన దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): కార్తీక మాసం సందర్భంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రంలో సోమవారం ఉమా చంద్రశేఖర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర పూజ, మహాన్యాసం, ఉమా చంద్రశేఖర స్వామికి పంచామృతాలు, ఫలరసాలు, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకాలు జరిపారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

తణుకు టౌన్: విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా తణుకులోని పురుషుల శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి మానవత సంస్థ జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు అధ్యక్షత వహించగా, రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మానవత తణుకు శాఖ అధ్యక్షుడు అక్కాపంతుల బాలాజీ, గ్రంథాలయ అధికారిణి సుగుణ కుమారి పాల్గొన్నారు. తణుకు మహిళా గ్రంథాలయంలో మండల విద్యాశాఖాధికారి వి.హైమావతి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుకూరి సుజాత, కార్యదర్శి బసవ శ్రీదేవి, గ్రంథాలయ అధికారి ఎస్.ప్రవీణ పాల్గొన్నారు. తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రంథాలయంలో వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. రిటైర్డ్ ఎంఈవో కోరా సత్యనారాయణ, రిటైర్డ్ ఏఈ కేఆర్ చక్రధర రావు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక సంపదను సద్వినియోగం చేసుకోవాలి

అత్తిలి: విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి, విలువైన పుస్తక సంపదను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం అత్తిలి శాఖా గ్రంథాలయంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోస్ట్ మాస్టర్ సీహెచ్‌వీ సుబ్బారావును సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంటా విజేత నాగరాజు, రీడర్స్ ఫోరం అధ్యక్షుడు గారపాటి నాగరాజు, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం జి.విజయలక్ష్మి, రిటైర్డు గ్రంథాలయాధికారి గంధం శేషవేంద్రరావు, అమర్, గ్రంథాలయాధికారి డి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. బల్లిపాడు శ్రీ మదన గోపాలస్వామి దేవస్థానం అనుబంధ గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సభ జరిగింది. రీడర్స్ ఫోరం అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ తోట వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ ధనుమూరి తాతాజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైఎస్సార్‌సీఎం దత్, రీడర్స్ ఫోరం మాజీ అధ్యక్షుడు తలారి వీరభద్రరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

పెంటపాడు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా అపార విజ్ఞానాభివృద్ధి కలుగుతుందని పెంటపాడు తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీడీవో సీహెచ్ బాలాజీ పేర్కొన్నారు. పెంటపాడు శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కర్రి వరహాలరెడ్డి, లైబ్రేరియన్ ఎండీ జుల్ఫికర్‌అలీ ఆధ్వర్యంలో ముగింపు సమావేశం నిర్వహించారు. ఎంఈవో టీవీ రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం పుస్తక పఠనం ప్రతి విద్యార్థి అలవాటు చేసుకోవాలన్నారు. సెల్‌ఫోన్‌ల వాడకం తగ్గించి పుస్తక పఠనానికి విలువ ఇవ్వాలన్నారు. అనంతరం పలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు పార్టీ నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి సహకారంతో బహుమతులు అందించారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉప సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, వార్డు మెంబర్ కాసారపు శ్రీను, మానవత నాయకులు ప్రభాకరరెడ్డి, గ్రంథాలయాల అబ్జర్వర్ వీఆర్‌సీ రెడ్డి, పెంటపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి తోట రాజేష్, మండల కోఆప్షన్ సభ్యురాలు షేక్ మస్తాన్‌బీ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, పెంటపాడుకు చెందిన బేసక్, ఎస్టీపీఎన్, పాల్గొన్నారు.

సాక్షి బిజినెస్
మంగళవారం
21-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
140	38
65,655	19,694

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (సోమ రెండు రాత్రి 11.30 గంటలకు)

● నాస్‌డాక్	14,246	△	121
● డోజోన్స్	35,072	△	125
● ఎఫ్‌టీఎస్ఈ 100	7,496	▽	8
● డాక్స్	15,901	▽	18
● షాంఘై	3,068	△	14
● నికాయ్	33,388	▽	197

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	60,888
బంగారం (99.5 స్వచ్ఛత)	60,644
వెండి (కేజీ)	72,561

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.52	84.19
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	102.38	105.73
€	యూరో	ఒకటి	89.52	92.61
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	55.11	56.80
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	53.39	55.74
S$	సింగపూర్ డాలర్	[illegible]	59.89	64.58
SAR	సౌదీ రియాల్	[illegible]	21.27	22.89
UAE D	యూఏఈ దిర్హామ్	[illegible]	21.79	23.59
¥	చైనా యువాన్	[illegible]	10.51	12.58

నష్టాలొస్తున్నా ఫ్యూచర్స్ ట్రేడింగ్

ఇన్వెస్టర్ల తీరుపై సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి ఆశ్చర్యం



బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఏ) ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తున్న బీఎస్ఈ చైర్‌పర్సన్ ఎస్ఎస్ ముంద్రా, ఎండీ, సీఈఓ సుందరరామన్ రామమూర్తితో సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్

ముంబై: ఫ్యూచర్స్, ఆప్షన్స్ విభాగంలో 90 శాతం మంది నష్టపోతున్నా.. ఇన్వెస్టర్లు మాత్రం డెరివేటివ్స్‌నే ఇష్టపడుతుండటం ఆశ్చర్యం కలిగిస్తోందని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ వ్యాఖ్యానించారు. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక దృష్టితో మదుపు చేయాలని, తద్వారా ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులు అందుకోవడానికి అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. బీఎస్ఈలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఏ) ప్లాట్‌ఫాంను ఆవిష్కరించిన సందర్భంగా బుచ్ ఈ విషయాలు తెలిపారు. సెబీ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఎఫ్అండ్‌ఓ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ చేసిన 45.24 లక్షల మందిలో కేవలం 11 శాతం మంది మాత్రమే లాభాలు ఆర్జించినట్లు వెల్లడైందని ఆమె చెప్పారు. పరిస్థితులు తమకు అనుకూలంగా ఉండవని తెలిసీ చాలా మంది ఇన్వెస్టర్లు డెరివేటివ్స్‌పై బెట్టింగ్ చేస్తుండటమనేది తనకు కాస్త గందరగోళ వ్యవహారంగా అనిపిస్తుందని బుచ్ చెప్పారు. ప్రతిరోజూ ఎఫ్అండ్‌ఓ సెగ్మెంట్‌లో డబ్బులు పోగొట్టుకోవడం కన్నా పెట్టుబడుల విషయంలో దీర్ఘకాలికమైన, నిలకడైన వ్యూహాన్ని పాటించడం శ్రేయస్కరమని, తద్వారా సంపదను సృష్టించుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆమె వివరించారు.

ఐఆర్ఆర్ఏతో పొజిషన్ల స్క్వేర్ ఆఫ్..

బ్రోకరేజీ సిస్టమ్‌లో అంతరాయం ఏర్పడ్డ పక్షంలో ట్రేడరు తమ ఓపెన్ పొజిషన్లను స్క్వేర్ ఆఫ్ చేసుకునేందుకు ఐఆర్ఆర్ఏ ప్లాట్‌ఫాం ఉపయోగపడుతుంది. పరిశ్రమ వర్గాల ప్రకారం బ్రోకరేజ్ సిస్టమ్ పనిచేయకపోతే ఐఆర్ఆర్ఏని డౌన్‌లోడ్ చేసుకునేందుకు ట్రేడర్‌కి ఎస్ఎంఎస్ వస్తుంది. దాన్ని ఉపయోగించుకుని రెండు గంటల వ్యవధిలోగా ట్రేడరు తమ ఓపెన్ పొజిషన్స్‌ను స్క్వేర్ ఆఫ్ చేసుకోవచ్చు.

రెండో రోజూ మార్కెట్ డీలా

సెన్సెక్స్ 140 పాయింట్లు డౌన్ • 65,655 వద్ద ముగింపు • నిఫ్టీ 38 పాయింట్లు మైనస్

వరుసగా రెండో రోజు దేశీ స్టాక్ మార్కెట్లు డీలా పడ్డాయి. విదేశీ **పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐలు) నిరంతర అమ్మకాలు** ప్రభావం **చూపాయి. ఆటో, యుటిలిటీ, కమోడిటీ షేర్లు అమ్మకాల** ఒత్తిడికి **లోనయ్యాయి. వెరసి సెన్సెక్స్ 140 పాయింట్లు క్షీణించి** 65,655 వద్ద **ముగిసింది. నిఫ్టీ 38 పాయింట్ల నష్టంతో 19,694 వద్ద** స్థిరపడింది. **ఆద్యంతం హెచ్చుతగ్గుల మధ్య కదిలిన మార్కెట్లు** చివరికి **అమ్మకాలదే పైచేయి కావడంతో వెనకడు**గు వేశాయి. **వెరసి సెన్సెక్స్ 65,844 పాయింట్ల** వద్ద గరిష్టాన్ని **తాకగా.. 65,548 స్థాయిలో** కనిష్టాన్నీ చవి **చూసింది. ఇది 247 పాయింట్ల** నష్టం **కాగా.. ఇంట్రాడేలో** నిఫ్టీ సైతం **19,756–19,670 పా**యింట్ల మధ్య **ఊగిసలాడింది.** దీర్ఘకాలంగా **బలపడుతున్న** వడ్డీ రేట్లు, **ప్రపంచ ఆర్థిక** మందగమ**నంపై ఆం**దోళనలు **అమ్మకాలకు** దారి చూపు**తున్నట్లు** మార్కెట్ **విశ్లేష**కులు అభిప్రా**య**పడ్డారు.

ఐటీ ప్లస్‌లో

ఎన్ఎస్ఈలో ప్రధానంగా ఆటో, మీడియా, మెటల్, ఎఫ్ఎంసీజీ. రియల్టీ రంగాలు 0.8–0.3 శాతం మధ్య డీలా పడగా.. ఐటీ 0.6 శాతం పుంజుకుంది. నిఫ్టీ దిగ్గజాలలో అదానీ ఎంటర్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, ఎస్‌బీఐ లైఫ్, అల్ట్రాటెక్, బజాజ్ ఫిన్, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, హెచ్‌యూఎల్, యూపీఎల్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ 2.6–1 శాతం మధ్య నష్టపోయాయి. ఇతర బ్లూచిప్స్‌లో దివీస్, ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ, టెక్‌మహీంద్రా 2–0.7 శాతం మధ్య లాభపడ్డాయి.

చిన్న షేర్లు ఓకే

బీఎస్ఈలో మిడ్ క్యాప్ ఇండెక్స్ యథాతథంగా నిలిస్తే.. స్మాల్ క్యాప్ 0.4 శాతం బలపడింది. ట్రేడైన షేర్లలో 1,997 నీరసించగా.. 1,840 పుంజుకున్నాయి. నగదు విభాగంలో వారాంతాన రూ. 478 కోట్ల విలువైన షేర్లు విక్రయించిన ఎఫ్‌పీఐలు తాజాగా మరో రూ. 646 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. అయితే దేశీ ఫండ్స్(డీఐఐలు) స్వల్పంగా రూ. 78 కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేయడం గమనార్హం!



రూపాయి రికార్డ్ కనిష్టం



డాలరుతో మారకంలో దేశీ కరెన్సీ చరిత్రాత్మక కనిష్టానికి చేరింది. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో డాలరుతో మారకంలో 12 పైసలు కోల్పోయి 83.38 వద్ద ముగిసింది. ఇది సరికొత్త కనిష్టంకాగా.. ఇంతక్రితం ఈ నెల 13న 83.33 వద్ద నిలవడం ద్వారా లైఫ్‌టైమ్ కనిష్టానికి చేరింది. కాగా.. వారాంతాన రూపాయి 83.26 వద్ద నిలవగా.. తాజాగా 83.25 వద్ద స్థిరంగా ప్రారంభమైంది. ఆపై బలహీనపడుతూ చివరికి 83.38కు చేరింది. అయితే ఆరు ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు 0.4 శాతం నీరసించి 103.48 వద్ద కదులుతున్నప్పటికీ ముడిచమురు బలపడటం, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు ప్రభావం చూపినట్లు ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. లండన్ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారల్ 0.75 శాతం పెరిగి 81.21 డాలర్లకు చేరింది. ఇక మరోవైపు ఈ నెల 10కల్లా దేశీ విదేశీ మారక నిల్వలు 46.2 కోట్ల డాలర్లు తగ్గి 590.32 బిలియన్ డాలర్లకు చేరాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

21-11-2023	
విశాఖ	535–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	535–00
విజయవాడ	535–00
రిటైల్ ధర (డజను)	72.00
20-11-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	535–00
వరంగల్	537–00
రిటైల్ ధర	5.95

కెనరా బ్యాంక్ నుంచి కొత్త ఉత్పత్తులు

118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రారంభం



ఎండీ, సీఈవో కె. సత్యనారాయణ రాజు

హైదరాబాద్: **ప్రభుత్వరంగ కెనరా బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినో**త్సవం సంద**ర్భంగా** పలు కొత్త **ఉత్పత్తు**లను కస్టమర్లకు **అందుబాటు**లోకి తీసుకొ**చ్చింది. కెన**రా బ్యాంక్ ఎం**డీ, సీఈవో కె.** సత్యనారాయణ **రాజుతోపాటు** బ్యాంక్ ఎగ్జి**క్యూటివ్ డైరెక్టర్లు** ఈ ఉత్పత్తులను **ఆవిష్కరించారు. కార్పొ**రేట్ కస్టమర్ల **కోసం ప్రత్యేకంగా 'కార్పొ**రేట్ ఏఐ1' అనే సేవను ప్రారంభించింది. ఇందులో **భాగంగా ఇంటర్నెట్ బ్యాంకిం**గ్‌తోపాటు, ప్రత్యేకంగా 'కెనరా ఏఐ1 కార్పొరేట్' అనే **యాప్ ద్వారా లావాదేవీలు నిర్వ**హించుకోవచ్చు. అలాగే, 18 రకాల సేవలను వాట్సాప్ **బ్యాంకింగ్ చానెల్ ద్వారా అందిస్తు**న్నట్టు ప్రకటించింది. కస్టమర్లు 9076030001 అనే **వాట్సాప్ నంబర్‌కు హాయ్/హెలో అని** మెసేజ్ పంపడం ద్వారా, కావాల్సిన సేవను పొం**దొచ్చు**. అలాగే, కెనరా యూపీఐ 123 పే పేరుతో ఫీచర్ **ఫోన్ల**ను వినియోగిస్తున్న వారి కోసం ఐవీఆర్ ఆధారిత **యూపీ**ఐ సేవను సైతం కెనరా బ్యాంక్ తీసుకొచ్చింది. ఏ **బ్యాంక్** ఖాతాదారులు అయినా 'కెనరా యూపీఐ 123 పే' **సేవల**ను వినియోగించుకోవచ్చని ప్రకటించింది.



పోస్టాఫీసుల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలు





న్యూఢిల్లీ: భారతీయ తపాలా శాఖతో బ్లూడార్ట్ ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన తపాలా కార్యాలయాల్లో బ్లూడార్ట్ డిజిటల్ లాకర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనివల్ల పార్సిల్ పొందాల్సిన వ్యక్తి రోజులో 24 గంటల్లో ఎప్పుడైనా డిజిటల్ లాకర్ వద్దకు వెళ్లి తీసుకోవడానికి అవకాశం ఉంటుందని బ్లూడార్ట్ ప్రకటించింది. ఎలాంటి సంతకాలతో పనిలేదని పేర్కొంది. పోస్టాఫీస్‌తో వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో ఆటోమేటెడ్ డిజిటల్ పార్సిల్ లాకర్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. లాకర్లలో పార్సిల్స్ సురక్షితంగా ఉంటాయని, తమకు కేటాయించిన కోడ్‌ను నమోదు చేయడం ద్వారా సులభంగా ప్యాకేజీను పొందొచ్చని వివరించింది. కేవలం గుర్తింపు ఉన్న వ్యక్తే వీటిని పొందగలరని తెలిపింది. కస్టమర్లు తమ వీలు ప్రకారం ప్యాకేజ్‌లను పొందే అవకాశం కల్పించడమే ఇందులోని ఉద్దేశంగా బ్లూడార్ట్ ఎండీ బాల్‌ఫోర్ మాన్యుయేల్ ప్రకటించారు.

వృద్ధి స్పీడ్‌కు 'ఎన్నికల' అడ్డంకి

- 2024 ఎకానమీ అంచనా తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్
- 6.4 శాతం నుంచి 6.3 శాతానికి..



ముంబై: భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2024 వృద్ధి అంచనాలను అమెరికన్ బ్రోకరేజ్ సంస్థ 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2023లో తొలి 6.4 శాతం అంచనాలను తాజాగా 6.3 శాతానికి తగ్గిస్తున్నట్లు తాజా నివేదికలో పేర్కొంది. ఎన్నికల సంవత్సరం అనిశ్చితి నెలకొనే అవకాశం తన తాజా అంచనాలకు కారణంగా పేర్కొంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం, 2024–25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి నమోదవుతుందని సంస్థ అంచనావేసింది. ఇక 2024లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉంటుందన్నది శాక్స్ అంచనా. 2023లో ఈ అంచనా 5.7 శాతంగా పేర్కొంది. 2025 తొలి నెలల్లోపు ఆర్‌బీఐ రెపో రేటు ప్రస్తుత 6.5 శాతం నుంచి అరశాతం తగ్గుతుందన్నది గోల్డ్‌మన్ శాక్స్ అంచనా. డాలర్ మారకంలో రూపాయి విలువ 2023లో సగటును 83గా ఉంటే, 2024లో 82కు బలపడుతుందని శాక్స్ నివేదిక పేర్కొంది.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..



తిరుపతి జిల్లా గూడూరులో సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు



కృష్ణా జిల్లా పామర్రులో అభివృద్ధి పనులకు సంబంధించిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



అంబేద్కర్ కోనసీమ జిల్లా భట్నవిల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు



వైఎస్సార్ జిల్లా పైడికాలువలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి



పశ్చిమగోదావరి జిల్లా ప్రాతాళ్లమెరకలో సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ నరసింహరాజు

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో

భారీ అగ్ని ప్రమాదం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- బాధితులను ఉదారంగా ఆదుకోవాలని.. అధికారులకు ఆదేశం



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం షిప్పింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ బోటులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం 45 బోట్లు కాలిపోయాయి. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు మద్యం మత్తులో ఈ బోట్లకు నిప్పు పెట్టినట్టు పోలీసులు ప్రాథమికంగా అనుమానించినప్పటికీ అది నిర్ధారణ కాలేదు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఆయన చాలా ఉదారంగా స్పందించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే, ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలన్నారు.

ప్రమాదవశాత్తూ దుర్ఘటన..

తొలుత.. ఆదివారం అర్ధరాత్రి కొంతమందితో కలిసి ఓ యూట్యూబర్ హార్బర్‌లోని జీరో నెంబర్ జెట్టీలో లంగరు వేసి ఉన్న బోటులో మందు పార్టీ చేసుకున్నాడని, వారిలో వారికి గొడవ మొదలై నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని అనుమానించారు. అలాగే, యూట్యూబర్‌కు చెందిన బోటును మరొకరికి అమ్మారని, కొనుగోలు చేసిన వ్యక్తి ఆ సొమ్మును సకాలంలో ఇవ్వకపోవడంతో బోటును తగులబెడ్తానని కొన్నాళ్లుగా హెచ్చరిస్తున్నాడని, అలా ఆదివారం అర్ధరాత్రి అన్నంత పనీ చేశాడన్న ప్రచారం కూడా జరిగింది. సంఘటన స్థలంలో ఉండి తగలబడిపోతున్న బోట్లను తన సెల్‌ఫోన్లో యూట్యూబర్ చిత్రీకరించి తన యూట్యూబ్‌లో ఉంచడం కూడా ఈ అనుమానాలకు బలం చేకూరింది. దీంతో పోలీసులు ఆ యూట్యూబర్‌తో పాటు మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో అది నిర్ధారణ కాకపోవడంతో ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం సంభవించిందని పోలీసులు కేసు నమోదుచేశారు. మరోవైపు.. ఈ జెట్టీలో 10 రోజుల క్రితం వరకు సీసీ కెమేరాలు ఉండేవి. కానీ, హార్బర్ ఆధునీకరణ పనుల కారణంగా వీటిని తొలగించారు. దీంతో ఘటనపై దర్యాప్తునకు ప్రతిబంధకంగా మారింది.

45 మెకనైజ్డ్ బోట్లు అగ్నికి ఆహుతి..

ఈ ప్రమాదంలో మొత్తం 45 మెకనైజ్డ్ బోట్లు దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. వీటిలో 36 బోట్లు పూర్తిగాను, తొమ్మిది బోట్లు పాక్షికంగాను దగ్ధమయ్యాయి. కొన్ని బోట్లు పూర్తిగా నీటిలో మునిగిపోగా మరికొన్ని వాటి ఆనవాళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. ఇక సోమవారం తెల్లవారుజామున వేటకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న బోట్లు, వేటకు వెళ్లి హార్బర్‌కు వచ్చిన బోట్లు కూడా ప్రమాదానికి గురయ్యాయి. ఈ బోట్లలో ఉన్న వేల లీటర్ల డీజిల్, టన్నుల కొద్దీ వేటాడి తెచ్చిన చేపలు, రొయ్యలు అగ్నికి ఆహుతయ్యాయి. ఒక్కో బోటు విలువ దాని స్థితిని బట్టి రూ.25 నుంచి 60 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ లెక్కన అగ్నిప్రమాదంతో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్టు భావిస్తున్నారు.

అప్రమత్తమైన యంత్రాంగం

ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే విశాఖ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అందుబాటులో ఉన్న అగ్నిమాపక శకటాలను హుటాహుటిన ఘటనా స్థలానికి తరలించింది. అగ్నిమాపక శాఖ శకటాలతో పాటు విశాఖ పోర్టు అథారిటీ, కోస్టుగార్డు, నేవీలకు చెందిన అత్యాధునిక ఫైర్ ఫైటింగ్ వాహనాలను రంగంలోకి దించారు. సుదీర్ఘ శ్రమ అనంతరం ఎట్టకేలకు సోమవారం వేకువజామున మంటలను అదుపు చేయగలిగారు. మంటలు ఇతర బోట్లకు వ్యాపించకుండా విజయవంతంగా కట్టడి చేశారు.

తప్పిన పెనుముప్పు..

హార్బర్‌లో అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతానికి కొద్దిమీటర్ల దూరంలోనే హిందుస్తాన్ పెట్రోలియంకు చెందిన డీజిల్ బంకరింగ్ ఇన్‌స్టాలేషన్ ఉంది. అక్కడ 365 కిలోలీటర్ల డీజిల్ నిల్వలున్నాయి. అలాగే, హార్బర్ సమీపంలోనే విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేటు లిమిటెడ్ (వీసీటీపీఎల్) కూడా ఉంది. అక్కడ ఇతర దేశాలకు ఎగుమతి చేసే సరుకూ సిద్ధంగా ఉంది. దీంతో ఏదైనా పేలుడు సంభవించి ఆ శకలాలు వచ్చి పడితే ఏం జరుగుతుందోనని ఆందోళన చెందారు. అయితే, అలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు.. పోలీసు, అగ్నిమాపక శాఖ, మత్స్యశాఖ, రెవెన్యూ శాఖల అధికారులు రాత్రంతా ప్రమాద స్థలంలోనే ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు.

ఎంపీ, ఎమ్మెల్యేల పరామర్శ

ఘటనా స్థలిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, కలెక్టర్ ఎ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్‌లు ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుని ప్రమాదం తీరుతెన్నులను పరిశీలించారు. బోటు యజమానులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు.. టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు హార్బర్‌ను సందర్శించారు.

నష్టం తేలగానే పరిహారం: మంత్రి అప్పలరాజు

ఇక ఈ ప్రమాదంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ఉదారంగా స్పందించారని మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. ఈ ఘటనలో బోట్లు కాలిపోయిన యజమానులకు వాటిల్లిన నష్టంలో 80 శాతం పరిహారంగా ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలతో సోమవారం మధ్యాహ్నం మంత్రి ఘటనాస్థలిని సందర్శించారు. కాలిపోయిన, మునిగిపోయిన బోట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ దుర్ఘటన దురదృష్టకరమన్నారు. దగ్ధమైన బోట్ల విలువ నష్టాన్ని అంచనా వేశాక ఆ మొత్తంలో 80 శాతం ప్రభుత్వం తక్షణమే పరిహారంగా చెల్లిస్తుందన్నారు. గతంలో హుద్‌హుద్, తిత్లీ తుపానుల సమయంలోనూ ఈ హార్బర్‌లో బోట్లు దెబ్బతిన్నాయని.. కానీ, అప్పటి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా అమలుచేయలేదని ఆయన గుర్తుచేశారు. అందువల్లే ప్రభుత్వ పరిహారంపై నమ్మకంలేక మత్స్యకారుల్లో ఆందోళన నెలకొందన్నారు. కానీ, సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీని కచ్చితంగా అమలుచేస్తారని అప్పలరాజు స్పష్టంచేశారు. మంటలను అదుపుచేయడంలో విశాఖ పోర్టు, సీఐఎస్ఎఫ్, నేవీ తదితర సంస్థలు ఎంతో కృషి చేశాయని కొనియాడారు. త్వరలోనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టంచేశారు.

బాధిత మత్స్యకారులపట్ల

సీఎం జగన్ ఉదారత

బోట్ల విలువలో 80 శాతం పరిహారం ఇవ్వండి

మానవతా దృక్పథంతో సాయం చేయండి

- బోట్లకు బీమా లేదనో లేదా వేరే ఇతర సాంకేతిక కారణాలు చెప్పకండి
- భవిష్యత్తులో బోట్లకు బీమా చేయించుకునేలా తోడ్పాటునివ్వండి
- ఇలాంటి కష్టకాలంలోనే వారికి మనం భరోసా కల్పించాలి

సాక్షి, అమరావతి: విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయం ప్రకటించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80 శాతం మేర పరిహారంగా అందించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఘటనా స్థలానికి వెళ్లాలని కూడా సూచించారు. ఈ దుర్ఘటనపై సోమవారం ఉదయం సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు సహా జిల్లా కలెక్టర్ ఘటనా స్థలానికి వెళ్లారని.. బాధితులకు పూర్తి భరోసానిచ్చామని వారు చెప్పారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్దదెబ్బ అని.. ఇలాంటి పరిస్థితుల్లో వారి జీవితాలను నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాయం విషయంలో అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్థం చెబుతూ.. మత్స్యకారుల జీవితాలను తిరిగి నిలబెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు. అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా ఇవ్వాలని, వారు తిరిగి తమ జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు. బోట్లకు బీమా లేదనో, లేక వేరే ఇతర సాంకేతిక కారణాలను చూపి బాధితుల జీవితాలను గాలికి వదిలేయడం సరికాదన్నారు. ఇలాంటి కష్టం కాలంలోనే వారికి పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం జగన్ అధికారులకు స్పష్టంచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాద సమయాల్లో ఇబ్బందిలేకుండా బోట్లకు బీమా చేయించుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

రూ.12కోట్ల మేర నష్టం!

ఇక ప్రాథమిక అంచనా ప్రకారం.. బోట్ల దగ్ధం కారణంగా దాదాపు రూ.12 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లుగా భావిస్తున్నారని, అధికారులు తుది నివేదిక సిద్ధంచేస్తున్నారని సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



ఘటనాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు